

సామాన్యుడి ఆయుధం

# ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41

తెలుగు దినపత్రిక

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 267 పేజీలు: 4 | బుధవారం 5 -2-2025 | వెల: 5/రూ -



**విలేకరులు కావలెను..**

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606


# సూపర్ సిక్స్ ఇవ్వలేమనడం మోసమే..

**వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులతో మాట్లాడుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**

- సీఎం చంద్రబాబుపై మండిపడిన వైఎస్ జగన్
- ఇచ్చిన హామీలు అమలు చేయలేకే దుష్ప్రచారం
- ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఇస్తామన్న కేంద్రం
- కానీ తమకు కొత్తగా మెడికల్ సీట్లే వద్దంటున్న రాష్ట్రం
- ఆ మేరకు ఏకంగా కేంద్రానికి చంద్రబాబు లేఖ
- కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు చర్యలు
- తద్వారా పేద విద్యార్థులకు తీరని నష్టం
- ఈ అంశాలన్నీ ఫీజు పోరులో భాగం కావాలి



అమరావతి: ఎన్నికల ముందు చంద్రబాబు ఆర్భాటంగా ప్రచారం చేసిన సూపర్ సిక్స్ హామీలను ఇప్పుడు అమలు చేయలేమని ప్రకటించడం ప్రజలను మోసం చేయడమేనని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. ఈ ప్రకటన చంద్రబాబు వైఖరిని మరోసారి తేటతెల్లం చేసిందని ఎత్తి చూపారు. సూపర్‌సిక్స్ హామీల అమలుపై చేతులెత్తేయడమే కాకుండా, అందుకు ఏవేవో సాకులు చెబుతూ.. వాటిని ప్రజలు నమ్మేలా దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ పెద్దమనిషి ఒక వైపు హామీలన్నింటినీ తుంగలో తొక్కి.. మరోవైపు విద్యుత్ చార్జీల మోతతో భారం మోపుతుండటాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు.సంపద సృష్టించడం తనకు తెలుసంటూ ప్రచారం చేసుకున్న చంద్రబాబు..

2లో



# నేడే హస్తిన సమరం

**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు పూర్తయిన ఏర్పాట్లు**

**ఓటు హక్కు వినియోగించుకోనున్న 1.56 కోట్ల మంది**

**ఈ నెల 8న ఓట్ల లెక్కింపు**

న్యూఢిల్లీ: అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఏర్పాట్లు పూర్తయ్యాయి. బుధవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. 1.56 కోట్ల మంది ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారు. ఎన్నికల సంఘం అధికారులు మొత్తం 70 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 13,766 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. 3,000 పోలింగ్ స్టేషన్లను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. ఈసారి 699 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

2లో

# రిజర్వేషన్లు లేకుండా ఎందుకీ నివేదిక?

**శాసనసభలో చర్చ సందర్భంగా కేటీఆర్**

**అసెంబ్లీ ప్రారంభమైన వెంటనే వాయిదాపై బీఆర్ఎస్ అభ్యంతరం**



హైదరాబాద్: హడావుడిగా ప్రత్యేక సమావేశాలు పెడితే 42 శాతం రిజర్వేషన్ బిల్లు తెస్తారని అందరూ అనుకున్నారని, తీరా ప్రయోజనం లేని నివేదిక పెట్టారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీ రామారావు విమర్శించారు. కులగణనపై శాసనసభలో మంగళవారం జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ బిల్లు తెస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో

2లో

# 205 మందిని వెనక్కి పంపిన అమెరికా

**శాన్ ఆంటోనియో నుంచి బయలుదేరిన సైనిక విమానం**

**అమెరికాలో చట్టవిరుద్ధంగా 7,25,000 మంది భారతీయులు**

వాషింగ్టన్: అక్రమ వలసదారుల పై డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అణచివేతను ముమ్మరం చేసింది. 205 మంది భారతీయ వలసదారులతో కూడిన అమెరికా సైనిక విమానం సీ%-%17 స్థానిక కాలమానం ప్రకారం సోమవారం శాన్ ఆంటోనియో నుంచి భారత్‌కు బయలుదేరింది. విమానం 24 గంటల తరువాత పంజాబ్‌లోని అమృత్‌సర్‌కు చేరుకుంటుందని, వెనక్కి పంపే ముందు ప్రతి ఒక్కరినీ పరిశీలించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కాగా, ఈ విమానం ఇంధనం కోసం జర్మనీలోని రామ్‌స్టీన్‌లో ఆగనుంది. ఈ పరిణామాలను ధ్రువీకరించడానికి యూఎస్ ఎంబసీ నిరాకరించింది. మెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) దాదాపు 18,000 మంది డాక్యుమెంట్లు లేని

2లో







# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారు..


# వికసిత భారత్ తమ ధృడసంకల్పం

- ఆ లక్ష్యం దిశగా పయనిస్తున్నాం..రాష్ట్రపతి ప్రసంగంలో ఇదే స్పష్టం చేశాం
- రాబోయే 25 ఏళ్ల కాలానికి ప్రజల్లో విశ్వాసం పాదుకొల్పాం
- తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేయడం లేదు
- కొందరు సెల్ఫీలు దిగుతూ..అద్దాల మేడల్లో ఉంటారు
- ప్రతి రూపాయి గ్రామానికి చేరుకునేలా చూస్తున్నాం
- రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి మోడీ సమాధానం

న్యూఢిల్లీ: రాష్ట్రపతి ప్రసంగం 'వికసిత్ భారత్' లక్ష్యంపై దేశ దృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించిందని ప్రధాని మోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని, మరోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి



2లో



# ఏపిలో కులగణన సర్వే చేపట్టండి

**సర్వేతో తెలంగాణ ఆదర్శంగా నిలిచింది**

**కూటమి సర్కార్‌కు షర్మిల డిమాండ్**

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. తెలంగాణ తరహాలో నిర్ణయం తీసుకోవాలన్నారు.

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారు..

(మొదటి పేజీ తరువాయి)

ఏపీలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలో ఈ నెల 24 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టనున్న పూర్తి బడ్జెట్ కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి.ఈ క్రమంలో ఈ నెల 6న సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరగనుంది. బడ్జెట్ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలి.. అసెంబ్లీ పనిదినాలు, బడ్జెట్ సమర్పణ తేదీలను కేబినెట్ సమావేశంలో నిర్ణయించనున్నారు. ఈసారి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మూడు వారాలకు పైగా జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎక్కువ రోజులు సమావేశాలు నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.

## ఎపిలో కులగణన సర్వే చేపట్టండి

(మొదటి పేజీ తరువాయి)

ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలంటూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆమె సూచించారు. మంగళవారం విజయవాడలో షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐదున్నర కోట్ల జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలన్నారు. అలాగే కుల వివక్షకు గురవుతున్న బలహీన వర్గాల ప్రజలు ఎంత మంది ఉన్నారో లెక్కలు తీయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మనమెంతో మనకంతా అన్నట్లుగా.. రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగాలలో వారి వాటా వారికి దక్కాల్సి ఉందని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అభిప్రాయపడ్డారు. జనాభా ప్రాతిపదికన న్యాయంగా రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కులగణన చేపట్టినా.. బీజేపీ దత్తపుత్రుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్.. ఆ సర్వే వివరాలు తొక్కిపెట్టారని వైఎస్ షర్మిల వ్యంగ్యంగా అన్నారు. ఆ వివరాలు బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌పై మండిపడ్డారు. బీజేపీ డైరెక్షన్‌లోనే సర్వే రిపోర్టు బయటకు పొక్కకుండా కుట్ర చేశారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. ఇక ఓ వైపు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుంటే.. రిజర్వేషన్ల రద్దుకు కుట్ర అంటూ బీజేపీ తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఉచ్చులో మీరు పడవద్దంటూ సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా వైఎస్ షర్మిల సూచించారు. వెంటనే ఏపీలో సైతం కులగణన సర్వే చేపట్టాలని.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి సూచించారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శమని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల అభివర్ణించారు. ఇదో చారిత్రాత్మక ఘట్టమన్నారు. ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచి అని తెలిపారు. దేశ భవిష్యత్ కోసం రాహుల్ గాంధీ దూరదృష్టికి ఇదొక నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు, 17 శాతం ఎస్సీలు, 10 శాతం ఎస్టీలు ఉన్నారని.. అంటే దాదాపు 90 శాతం వెనుకబడిన, బలహీన వర్గాల ప్రజలే ఉండటం విస్మయపరిచిన అంశమని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైతం ఇదే పరిస్థితి ఉంటుందని తాము నమ్ముతున్నామని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరిలో తెలంగాణ వ్యాప్తంగా కుల గణన సర్వే చేపట్టారు. ఆ సర్వే వివరాలను ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో సైతం కుల గణన సర్వే నిర్వహించాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వాన్ని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

## నేడే హస్తిన సమరం

(మొదటి పేజీ తరువాయి)

220 కంపెనీల పారామిలటరీ బలగాలను, 35,626 మంది ఢిల్లీ పోలీసు సిబ్బంది, 19,000 మంది హెూంగార్డులను మోహరించారు. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగియనుంది. ఢిల్లీ ఎన్నికల్లో ఈసారి ఎన్నికల సంఘం వినూత్న ప్రయత్నం చేస్తోంది. క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్(క్యూఎంఎస్) యాప్‌ను తీసుకొచ్చింది. ఏయే పోలింగ్ కేంద్రాల్లో ఎంతమంది ఓటర్లు బారులు తీరి ఉన్నారో దీనిద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. జనం తక్కువగా ఉన్న సమయంలో వెళ్లి ఓటు వేయొచ్చు. అలాగే వృద్ధులు, దివ్యాంగుల కోసం 733 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఎన్నికల్లో ఇప్పటికే 6,980 మంది ఇంటి నుంచి ఓటు వేశారు. ఈ నెల 8వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

**ఆప్, బీజేపీ మధ్యే ప్రధాన పోరు**

దేశ రాజధానిలో వరుసగా మూడోసారి అధికారం దక్కించుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ఆరాట పడుతుండగా, పూర్వవైభవం సాధించాలని బీజేపీ తహతహలాడుతోంది. కాంగ్రెస్ సైతం అధికారం కోసం విశ్వప్రయత్నాలు చేస్తోంది. ప్రధానమైన పోటీ ఆప్, బీజేపీ మధ్యే కేంద్రీకృతమైంది. ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పోటీపడి మరీ హామీలు గుప్పించాయి. ప్రజలు ఎవరిని విశ్వసించారో మరో నాలుగు రోజుల్లో తేలిపోనుంది. ఓటింగ్ శాతం సైతం ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఓటింగ్ శాతం భారీగా నమోదైతే ఆమ్ ఆద్మీ పార్టీ లాభపడుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బీజేపీ అభ్యర్థుల విజయం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు పలువరు కేంద్ర మంత్రులు.ఆ పార్టీ అగ్రనేతలు విస్తృతంగా ప్రచారం చేశారు. ఆప్ తరపున పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రచారం హెూరెత్తించారు. కాంగ్రెస్ నుంచి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా రంగంలోకి దిగారు. కేజ్రీవాల్ నిర్మించుకున్న అద్దాల మేడ, యమునా నది కాలుష్యం, ఓట్ల తొలగింపు వంటి అంశాలను పార్టీలు ప్రత్యేకంగా ప్రస్తావించాయి. పదేళ్ల పాలనలో తాము చేసిన అభివృద్ధే తమను గెలిపిస్తుందని ఆప్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆప్ అవినీతి పాలన పట్ల ఢిల్లీ ఓటర్లు విసుగెత్తిపోయారని, డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని, తాము అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ పెద్దలు తేల్చిచెబుతున్నారు.

## 205 మందిని వెనక్కి పంపిన అమెరికా

భారతీయ పౌరుల తొలి జాబితాను రూపొందించింది. టెక్సాస్‌లోని ఎల్‌పాసో, కాలిఫోర్నియాలోని శాన్‌డియాగో నుంచి 5,000 మందికి పైగా వలసదారులను బహిష్కరించాలని నిర్ణయించినట్లు పెంటగాన్ ప్రకటించింది.ప్యూ రీసెర్చ్ సెంటర్ డేటా ప్రకారం, 725,000 మంది భారతీయులు అక్రమంగా అమెరికాలో నివసిస్తున్నారు, మెక్సికో, ఎల్ సాల్వడార్ తరువాత అనధికారిక వలసదారుల జనాభాలో భారత్ మూడోస్థానంలో ఉంది.

# సూపర్ సిక్స్ ఇవ్వలేమనడం మోసమే..

కేవలం అప్పులతోనే కాలం వెళ్లదీయడం వంటి అంశాలను కూడా ప్రజల్లో ఎండగట్టాలని నిర్దేశించారు. చంద్రబాబు దారుణ మోసాలను మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అందు కోసం రోజూ ప్రజల్లో ఉండాలని, వారితో మరింతగా మమేకం కావాలని సూచించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉన్న పార్టీ సీనియర్ నేతలతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలతోపాటు ఇటీవల సీఎం చంద్రబాబు ప్రకటనలు, రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ల కోత, నిలిచి పోయిన పథకాలు, ఆరోగ్యశ్రీ ఆగిపోవడం తదితర అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. తొమ్మిది నెలల కూటమి పాలన ప్రజలకు వ్యతిరేకంగా సాగిందని, దీనివల్ల పేదలు, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారంటూ... క్షేత్ర స్థాయి అశాలను నేతలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్రంలో మున్సిపల్ ఉప ఎన్నికల్లో కూటమి పార్టీల దారుణాల గురించి నేతలు వైఎస్ జగన్‌తో చర్చించారు. ఇలాంటి అరాచకాలు ఎక్కడా చూడలేదని, మెజారిటీ లేని.. అసలు సభ్యులే లేని చోట కూడా గెలవడానికి ఎన్నో దారుణాలు చేశారన్నారు. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని, తగిన సమయంలో కచ్చితంగా బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. ఫీజు పోరుపై ఎన్నికల సంఘం (ఈసీ) అనుమతి పెండింగ్‌లో ఉండడంతో వాయిదా వేసిన అంశం సమావేశంలో చర్చకు వచ్చింది.రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తూ, పేద విద్యార్థులను దారుణంగా దెబ్బ తీస్తున్నారని వైఎస్ జగన్ అన్నారు. వచ్చే ఐదేళ్లలో కేంద్రం 75 వేల మెడికల్ సీట్లు అదనంగా పెంచబోతోందని.. కానీ, చంద్రబాబు మాత్రం తమకు కొత్తగా మెడికల్ సీట్లు వద్దంటూ కేంద్రానికి లేఖ రాయుడం అత్యంత దారుణమని మండిపడ్డారు. పేద విద్యార్థుల పక్షాన ఈ అంశాన్ని ఫీజు పోరులో భాగం చేయాలని వైఎస్ జగన్ పార్టీ నాయకులను ఆదేశించారు.రాష్ట్రంలో మెడికల్ సీట్ల కుదింపు, కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశాన్ని కూడా ఫీజు పోరులో భాగం చేసి, పేద విద్యార్థుల పట్ల చంద్రబాబుకు ఉన్న కక్షను ప్రజల్లో బట్టబయలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ కో%-%ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రులు బొత్స సత్యనారాయణ, బూడి ముత్యాలునాయుడు, జోగి రమేష్, కురసాల కన్నబాబు, కారుమూరి నాగేశ్వరరావు, మేరుగు నాగార్జున, విడదల రజని, పార్టీ సీనియర్ నేతలు కోన రఘుపతి, ముదునూరు ప్రసాదరాజు, ఆలూరు ఎమ్మెల్యే బూసినె విరూపాక్షి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు టీజేఆర్ సుధాకర్‌బాబు, కొరుముట్ల శ్రీనివాసులు, అదీప్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ తమ ధృడసంకల్పం

(మొదటి పేజీ తరువాయి)

పధ్నాలుగు సార్లు సమాధానం ఇచ్చే అదృష్టాన్ని దేశ ప్రజలు తనకు ఇచ్చారని, ఇందుకు తాను ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంటులో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి లోక్‌సభలో ప్రధాని సమాధానమిస్తూ, 'మనం 2025లో ఉన్నారు. ఒకరకంగా 21వ శాతాబ్దంలో 25 శాతం ముగిసిపోయింది. 20వ శతాబ్దంలో స్వాతంత్య్రం తరువాత, 21వ శతాబ్దంలో 25 ఏళ్లలో ఏం జరిగిందనేది కాలమే చెబుతుంది. రాష్ట్రపతి ప్రసంగాన్ని జాగ్రత్తగా గమనిస్తే, రాబోయే 25 ఏళ్లలో, వికసిత్ భారత్ దిశగా ప్రజల్లో విశ్వాసం పాదుకొలపే దిశగా పనిచేయనున్నాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రసంగం ప్రతిబింబించింది. సరికొత్త ధీమాను కల్పిస్తూ, సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచిందని మోదీ అన్నారు. 'గరీబీ హటోవా' నినాదంపై మాట్లాడుతూ. ప్రభుత్వం తప్పుడు హామీలు ఇవ్వదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందిస్తుందని ప్రధాని అన్నారు. ఇంతవరకూ పేదలుకు 4 లక్షల గృహాలు ఇచ్చామని, గతంలో మహిళలు బహిర్భూమి సిస్టమ్ లేక అవస్థలు పడవారని, ఎవరైతే అన్ని సౌకర్యాలు ఉన్నారో వారికి ఇలాంటి అవసరాలు అర్థం కావని పరోక్షంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చురకలు వేశారు. పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించామని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా 2కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. అంకితభావంతో పథకాలు అమలు చేసినప్పుడే ఇలాంటి మార్పు సంభవమని అన్నారు. పేదల గురించి ఉత్తుత్తి హామీలు తాము ఇవ్వమని, అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు. పేదలు, సామాన్య ప్రజలు, మధ్యతరగతి సవాళ్లను అవగాహన చేసుకుని, వాటిని అధిగమించేలా చేసేందుకు కట్టుబడి ఉంటామని చెప్పారు. 'ప్రజల సొమ్ము ప్రజల చేతికే' అనేది మా నినాదం. డిజిటల్ సాంకేతికత ద్వారా పారదర్శకత పెంచాం. పది కోట్ల నకిలీ ఖాతాలను గుర్తించి తొలగించాం. ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశాం. గతంలో తరచూ రూ.లక్షల కోట్ల అవినీతిపై రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలే లేవు. మా హయాంలో మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించాం. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడంతో జనం లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్, జన్ ఔషధి కేంద్రాల ఏర్పాటుతో రోగులకు ఎంతో మేలు జరిగిందన్నారు. మా హయాంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించలేదు.. దేశాభివృద్ధికి వినియోగించాం. ప్రపంచ గేమింగ్ రాజధానిగా భారత్ తయారవుతోంది. మే అధికారంలోకి రాకముందు ఎల్‌ఈడీ బల్బు ధర రూ.400 ఉండేది. మా ప్రభుత్వం రాగానే ఎల్‌ఈడీ బల్బును రూ.40కే పంపిణీ చేశాం. దీని ద్వారా దేశ ప్రజలకు రూ.20వేల కోట్లు ఆదా అయింది. మా పాలన బాగుండటం వల్లే మళ్లీ గెలుస్తున్నాం. హరియాణాలో మూడోసారి అధికారంలోకి వచ్చాం. మహారాష్ట్రలోనూ తిరిగి అధికారంలోకి వచ్చాం'అని ప్రధాని వివరించారు. అలాగే ప్రధాని తన ప్రసంగంలో రాహుల్ గాంధీ, కేజ్రీవాల్‌పై పరోక్ష విమర్శలు గుప్పించారు. రాష్ట్రపతి ప్రసంగం బోరింగ్‌గా ఉందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పరోక్షను ప్రస్తావిస్తూ, పేదల గుడిసెల్లో ఫోటో సెషన్లతో సరదాగా గడిపేవారికి పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతూ చేసే ప్రసంగాలు బోర్‌గానే ఉంటాయని అన్నారు. కొందరు నాయకులు విలాసవంతమైన షవర్లు కోరుకుంటారని, తమ ప్రభుత్వం మాత్రం ప్రతి ఇంటికి నీళ్లు ఇవ్వడంపై దృష్టిసారిస్తుందని కేజ్రీవాల్ విలాసవంతమైన శీష్ మహల్ పై పరోక్ష విమర్శలు గుప్పించారు. ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామలకు 16 పైసలే చేరుతోందని గతంలో ఒక ప్రధాని వాపోయారని, ఢిల్లీ నుంచి గల్లీ వరకూ అప్పట్లో అదే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. అయితే ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి అందుతోందని, నగదు బదిలీతో నేరుగా ప్రజలకే సొమ్ము అందుతోందని వివరించారు. ప్రధాని ప్రసంగిస్తున్నంత సేపు అధికారపక్షం సభ్యులు చప్పట్లతో అభినందించారు.

# రిజర్వేషన్లు లేకుండా ఎందుకీ నివేదిక?



రేవంత్ ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. తమ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుంటే రేవంత్ రెడ్డి వివరాలు ఇవ్వొద్దని ప్రజలకు బహిరంగంగా పిలుపునిచ్చారని, 57 రకాల వివరాలను ఎవరికి పడితే వారికి ఎలా ఇస్తాం? అని మాట్లాడారని కేటీఆర్ తెలిపారు.2014లో తాము ప్రభుత్వ అధికారులతోనే సర్వే చేయించామని, ఇది ముమ్మాటికీ అధికారిక పత్రమేనన్నారు. దాన్ని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ వెబ్‌సైట్‌లో పెట్టామని చెప్పారు. తమ హయాంలో నిర్వహించిన సర్వేలో 1.03 కోట్ల కుటుంబాలు, 3.68 కోట్ల జనాభా పాల్గొన్నారని కేటీఆర్ వెల్లడించారు. ఈ సర్వే ప్రకారం బీసీల సంఖ్య 1,85,61,856గా ఉందని, బీసీలు 51 శాతం ఉన్నారని, ముస్లిం బీసీలు 10 శాతం కలుపుకుంటే 61 శాతమని పేర్కొన్నారు. 51 శాతం ఉన్న బీసీల సంఖ్య 46 శాతానికి ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు. అధికార పార్టీ ఎమ్మెల్సీనే ఈ సర్వే తప్పుల తడకగా ఉందని దాన్ని తగలబెట్టండని చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విలేకరుల సమావేశంలో చెప్పిన విషయాలనే సభలోనూ చెప్పారని విమర్శించారు.

**ప్రభుత్వ కుట్రకు నిరసనగా వాకౌట్: కేటీఆర్**

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలు, బలహీన వర్గాలకు చేసిన ద్రోహానికి నిరసనగా వాకౌట్ చేస్తున్నట్టు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రకటించారు. షెడ్యూల్ కులాల్లోని ప్రత్యేక వర్గాల ఉపవర్గీకరణను స్వాగతిస్తూనే, బీసీలకు చేసిన ద్రోహానికి వాకౌట్ చేస్తున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, గంగుల కమలాకర్, సబితా ఇంద్రారెడ్డి, కేపీ వివేకానంద్, చింతా ప్రభాకర్, సీహెచ్.మల్లారెడ్డి, రాజశేఖరరెడ్డి తదితరులు బీసీ వ్యతిరేక కాంగ్రెస్ పార్టీ డౌన్‌డౌన్ అంటూ నినదిస్తూ సభ నుంచి బయటకు వెళ్లారు.

అంతకుముందు ఎస్సీ వర్గీకరణపై చర్చపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ మాట్లాడుతూ బీసీల సంఖ్యను ఐదు శాతం తగ్గించి బీసీల గొంతుకోసిన ప్రభుత్వ కుట్రకు నిరసనగా వాకౌట్ చేస్తున్నామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపైన ప్రభుత్వం చేసిన ప్రకటనకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. ప్రభుత్వం వర్గీరణ కోసం చేసే ప్రతి ప్రయత్నానికి అండగా ఉంటామని తెలిపారు.

సభ వాయిదాపై అభ్యంతరం: మంగళవారం ఉదయం అసెంబ్లీ ప్రారంభమైన వెంటనే సమావేశాలను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించడంపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. శాసనసభాపతి చాంబర్‌లో స్పీకర్ ప్రసాద్‌కుమార్‌తో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, జగదీశ్‌రెడ్డి, కోవా లక్ష్మి, కౌశిక్‌రెడ్డి, చింతా ప్రభాకర్ భేటీ అయ్యారు. దీనిపై మాజీ మంత్రి హరీశ్‌రావు 'ఎక్స్'లో స్పందిస్తూ 'అసెంబ్లీ ప్రారంభమైన 2 నిమిషాలకే వాయిదా వేయడమేంటి? కేబినెట్ భేటీ ఇంకా కొనసాగుతున్నదని, సబ్జెక్ట్ నోట్స్ సిద్ధం చేయలేదని సభను వాయిదా వేయాలని మంత్రి శ్రీధర్‌బాబు కోరడం హాస్యాస్పదం. నాడు ప్రతిపక్షంలో ఉన్నా ప్రిపేర్ కాలేదు. నేడు పాలకపక్షంలో ఉన్నా ప్రిపేర్ కాలేదు' అని పేర్కొన్నారు.

**వాట్ ఏ ఫెంటాస్టిక్ పర్ఫార్మెన్స్**

'అసెంబ్లీలో ఓవైపు సమగ్ర కుటుంబ సర్వే అంశం ప్రస్తావనకు వచ్చిన నేపథ్యంలో ఎంసీహెచ్‌ఆర్‌డీ వెబ్‌సైట్ నుంచి సర్వే నివేదికను అధికారులు మాయం చేశారు' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. 'వెల్‌డన్ తెలంగాణ సీఎంఓ.. వాట్ ఏ ఫెంటాస్టిక్ పర్ఫార్మెన్స్' అని ఎద్దేవా చేశారు.

# బీసీలు తగ్గిందెక్కడ?

హైదరాబాద్: ఎలాంటి రాజకీయ ప్రయోజనాలకు తావు లేకుండా, బీసీల ఆర్థిక స్థితిగతులు తెలుసుకోవాలనే చిత్తశుద్ధితో కులగణన సర్వే జరిపామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. 2014లో జరిగిన సమగ్ర కుటుంబ సర్వే అంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న నివేదికకు ఎలాంటి ప్రామాణికత లేదని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే నివేదిక కేవలం ఎంసీఆర్‌హెఆర్‌డీ వెబ్‌సైట్‌లో తప్ప మరెక్కడా అందుబాటులో లేకుండా చేశారని పేర్కొన్నారు.వాళ్లు చేశారని చెపుతున్న సర్వేలో కూడా బీసీల జనాభా 1,85,61,856 మంది అంటే 51 శాతం మాత్రమే కాగా, తాజా కులగణన సర్వేలో బీసీల సంఖ్య 56.33 శాతమని తేలిందని, అలాంటప్పుడు తగ్గింది ఎక్కడో చెప్పాలని సీఎం అన్నారు. ఇక ఓసీలు 71,18,858 మంది అంటే 21 శాతం కాగా, ఇప్పుడు తాము శాస్త్రీయంగా చేసిన సర్వేలో 15.7 శాతంగా తేలిందని తెలిపారు. అలాగే అప్పుడు ఎస్సీలు 18 శాతం కాగా ఎస్టీలు 10 శాతమని చెప్పారు. ముస్లిం కేటగిరీనే చూపించలేదన్నారు. శాసనసభలో మంగళవారం సమగ్ర కుల గణనపై జరిగిన చర్చ సందర్భంగా విపక్ష పార్టీలు దానిపై పలు అభ్యంతరాలు లేవనెత్తాయి. ఈ సందర్భంగా సీఎం జోక్యం చేసుకుని మాట్లాడారు.

**బీసీల జనాభాను తగ్గిస్తే నాకు లాభమేంటి?**

'బీసీల జనాభాను తగ్గిస్తే నాకు వచ్చే లాభం ఏమిటి? దీనిపై అనవసరంగా అపోహలు సృష్టించవద్దు. ఎక్కడిదో పోగేసుకుని వచ్చి ఇక్కడ మాట్లాడుతున్నారు. మీరు సర్వే చేసి మంత్రివర్గానికి, శాసనసభకు నివేదికను ఇవ్వకపోవడానికి కారణం ఏమిటి? కులగణనలో పాల్గొనని వారికి సభలో మాట్లాడడానికి అవకాశం ఇవ్వొద్దు. తమ లెక్కలు బయటపడతాయనే కేసీఆర్ కుటుంబం సర్వేలో పాల్గొనలేదు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, పద్మారావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డితో పాటు బీజేపీ ఎంపీ డీకే అరుణ వంటి వారు తమ వివరాలు ఇవ్వలేదు. స్వాతంత్ర్యం రాకముందు నుంచి ప్రతి పదేళ్లకోసారి దేశంలో జనాభా లెక్కలు తీశారు.

ప్రజల అస్త్రం
బుధవారం
5-2-2025

# సైబర్ నేరగాళ్ల వలలో విశ్రాంత విద్యాశాఖ అధికారి

## 36 లక్షలు కా చేసిన సైబర్ నేరగాళ్లు

## లబోదిబో మంటున్నా బాధితుడు

## పోలీసులకు ఫిర్యాదు






**ప్రకాశం జిల్లా అస్త్రం ప్రతినిధి :** సాధారణంగా అనేకమంది అమాయకుడు లాంటివారు సైబర్ నెరగాళ్ల వలలో పడుతుంటారు. కానీ ఓ విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి సైబర్ నేరగాళ్ల బండ్లో చిక్కి 36 లక్షలు పోగొట్టుకున్న సంఘటన ప్రకాశం జిల్లాలో సంచలనం సృష్టించింది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.ప్రకాశం జిల్లా కనిగిరిలో సైబర్ క్రైమ్ బారిన పడీ విశ్రాంత మండలం విద్యాశాఖ అధికారి మూలే బ్రహ్మారెడ్డి 36 లక్షల రూపాయలు పోగొట్టుకున్న ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. బ్రహ్మారెడ్డి భార్య శివ భారతి ఐసిడిఎస్ పర్యవేక్షకురాలుగా విధులు నిర్వహిస్తున్నారు. వీరి కుమారులు ఇద్దరు బెంగుళూరులో సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో గత నెల 17న బ్రహ్మాహారెడ్డికి ఒక వీడియో ఫోన్ కాల్ వచ్చింది. ఢిల్లీలో అరెస్ట్ అయిన ఓ నేరస్తుడు నుంచి 30 లక్షలు తీసుకున్నట్లుగా మా దగ్గర ఆధారాలు ఉన్నాయంటూ అవతలి వ్యక్తి బెదిరించారు.కేసు చాలా రహస్యమైందని ఎవరికి చెప్పొద్దంటూ వారు హెచ్చరించారు. బ్రహ్మారెడ్డి వాట్సాప్ లో ఇతరులు చాట్ చేసిన రుజువులంటూ కొన్ని చిత్రాలు కూడా పంపాడు. అరెస్టు చేయకుండా ఉండటంతో పాటు కేసులో నుండి పేరు తొలగించాలంటే డబ్బులు కట్టాలని తెలిపారు. వరుసగా 23, 24, 25, 26, తేదీల్లో వీడియో కాల్ చేసి భయభ్రాంతులకు గురి చేశారని, పోలీస్ స్టేషన్లో ఉన్నట్లు రూపొందించిన గది నుండి పోలీస్ యూనిఫామ్ తో గల వ్యక్తి ఫోన్ చేస్తారని బాధితులు ఆవేదన వ్యక్తపరిచారు. 27న మరల ఫోన్ చేసి పూర్తిగా పోవాలంటే సుప్రీంకోర్టు లాయర్ ని పెట్టాలని 20 లక్షలు వెంటనే వేయాలని భయభ్రాంతులకు గురి చేశారని తనకు సంబంధం లేని విషయం పై కేసు ఏరా నమోదవుతుందని చెప్పినప్పటికీ వారు భయభ్రాంతులకు గురి చేశారని బాధితులు తెలిపారు.ఇదంతా సైబర్ క్రైమ్ వాళ్ళు చేస్తున్న మోసం అని గుర్తించలేని ఆ దంపతులు భయపడి విడతలవారీగా 36 లక్షలు సైబర్ మోసగాళ్ళు సూచించిన బ్యాంకు ఖాతాలో జమ చేశారు. అయితే వారి డబ్బు కోసం ఇంకా వాళ్ళు వేదించడంతో బ్రహ్మారెడ్డి విషయాన్నీ తన పెద్ద కుమారుడు ఉమామహేశ్వర్ తెలిపాడు. దీంతో అతను స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసాడు.

### సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండండి








సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కనిగిరి సీఐ మీరావలి అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి మూలే బ్రహ్మ రెడ్డి సైబర్ వలలో చెప్పుకున్నారని తన ఫిర్యాదు అందిన వెంటనే 19 30 సైబర్ సెల్ కు ఫిర్యాదు చేసామన్నారు ఈ విషయమై ఐటి కోర్ ద్వారా ఆరు బ్యాంక్ లావాదేవీలను పరిశీలిస్తున్నామని తెలిపారు. అయితే ప్రతి ఒక్కరూ సైబర్ నెరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలని ఎక్కడి నుండో ఫోన్ చేసి సిబిఐ, సిఐడి, జడ్జీలామంటూ చెబుతారని మీరు తప్పులు చేశారు అశ్లీసా వీడియోలు చూస్తున్నారు, లేదా మీ పిల్లలు తప్పులు చేస్తున్నారు అరెస్టు చేస్తాం మీరు కేసుల నుండి తప్పించుకోలేరు అంటూ భయభ్రాంతులకు గురి చేస్తారని, కేసు నుండి తప్పించాలంటే కొంత నగదు జమ చేయాలని చెబుతారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా లేకపోతే ఇటువంటి వారి చేతుల్లో మోసపోయి లక్షల్లో నష్టపోక తప్పదని ఆయన తెలిపారు. పోలీసులు ఎప్పుడు ప్రజలకు రక్షకులుగానే ఉంటారని ఏ విషయంలో భయపెట్టారని, ఇటువంటి ఫోన్లు వచ్చిన వెంటనే సమీప పోలీసులను ఆశ్రయించడం లేదా ఫోన్లో తెలపడం చేస్తే పోలీసులు తక్షణమే చర్యలు తీసుకొని సహకరిస్తారన్నారు. ఎక్కడైనా ఏ పోలీసు అధికారి అయిన ఫోన్లు చేసి భయపెట్టే అవకాశం లేదని పోలీసులు భయపెట్టరని ప్రజలు ఈ విషయం తెలుసుకోవాలన్నారు. ఇటువంటి ఫోన్లు వచ్చి భయ పెడితే తక్షణమే 19:30 కు ఫోను చేసి ఫిర్యాదు చేయాలన్నారు.



## అవయవ దాన మహెూత్సవ కార్యక్రమం బలోపేతం చేయాలి: వి గోవిందరాజులు

**విజయనగరం అస్త్రం ప్రతినిధి :** విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలంకు చెందిన మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బివి గోవిందరాజులు ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా నిర్వహిస్తున్న నేత్ర, అవయవ దాన మహెూద్యమ కార్యక్రమంకు భాగస్తులుగా విజయనగరం పట్టణ మండల రెవెన్యూ అధికారి నీల కూర్మనాధరావు, సతీమణి ఉప తహసీల్దార్ ఎం. ఉమా అవయవ దానం ధరఖాస్తులపై సంతకాలు చేసి గోవిందరాజులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ అధ్యక్షులు ముడిదాపు రాము పాల్గొన్నారు. వారిని అభినందించి మాట్లాడుతూ అవయవ దాన మహెూత్సవ కార్యక్రమం బలోపేతం చేయుటకు ఇటువంటి ప్రభుత్వ ప్రముఖ వ్యక్తుల సహాయ సహకారాలు ఎంతో అవసరమని, వీరిని ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది భాగస్వామ్యం కావాలని గోవిందరాజులు కోరారు.

## చీడికాడలో లీకులమయయిఅయినా స్పందించని యంత్రాంగం!



**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** మండల కేంద్రంలో ప్రజలకు తాగునీరు అందించే కుళాయిలు లీకులమయం కావడంతో నీరంతా వృధాగా పోతుంది. ఇటీవల కాలంలోనే జల్జీవన్ మిషన్ 11 ద్వారా ఇంటింటికి కులాయి కలెక్షన్లను ఏర్పాటు చేశారు. ప్రతి ఇంటికి తాగునీరు అందుతున్న తరుణంలో ఫిబ్రవరి 1న గ్రామంలో శ్రీ శ్రీ అభి ఆంజనేయ తీర్థ మహోత్సవం నిర్వహించేందుకు ప్రధాన రహదారి పై విద్యుత్ అలంకరణ చేపట్టారు. విద్యుత్ అలంకరణకు రహదారికి ఇరువైపులా కర్రలు ఏర్పాటు చేసేందుకు తవ్వడంతో పైపులు రంధ్రాలు పడి నీరంతా రోడ్డుపై వస్తూ బురదమయంగా మారుతుంది. ప్రధాన రహదారి పైనే మూడు చోట్ల రంధ్రాలు పడి నీరంతా వృధాగా పోవడమే కాకుండా కలుషితం అయ్యే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళన గురవుతున్నారు. ఉదయం నీరు విడుదల చేస్తే సరి లీకుల ద్వారా నీరంతా రోడ్డుపై పాడుతుంది. సుమారు ఆరు రోజుల నుండి కుళాయి కనెక్షన్లు లీకులమైమవుతున్న పంచాయతీ పాలకవర్గం కానీ అధికారులు సైతం స్పందించకపోవడం విచారకరం. ఇప్పటికైనా అధికారులు స్పందించి లీకులను సరిచేసి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మాలలను అణిచివేసేందుకు కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**శాసనమండలి ఆమోదాన్ని ఉపసంహరించుకోవాలి.**

**ఐక్యంగా ఉన్న దళితులను విడగొట్టాలని కుట్ర**

**మాల మహానాడు అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య**



**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 4:** మాలలను అణిచివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని మాల మహానాడు మండల శాఖ అధ్యక్షులు కునమల్ల చంద్రయ్య అన్నారు. ఈ మేరకు తెలంగాణ శాసనమండలిలో రిజర్వేషన్ బిల్లును ఆమోదించడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ఐక్యంగా ఉన్న దళితులను విడగొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. ప్రతి మాల సైనికుడు రిజర్వేషన్లు ఆమోదిస్తే తీవ్రస్థాయిలో ఆందోళన చేస్తారని అన్నారు. 2011 ప్రకారం రిజర్వేషన్లు ఏ విధంగా చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 2024 లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుల గణనల్లో పూర్తి వివరాలు ఉన్నాయని 2024 ప్రకారం అమలు చేయకుండా 13 సంవత్సరాల గ్యాబ్ తో ఏ విధంగా రిజర్వేషన్లు అమలు చేస్తారని ఆందోళన చెందారు. అసెంబ్లీలో కూడా బిల్లు పాస్ చేస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. మాలలు దళితులంతా ఐక్యంగా ఉండాలని భావనతో ఉన్నారని రిజర్వేషన్ చేయాలని భావిస్తే 2024 జనాభా లెక్కల ప్రకారం చేయాలని డిమాండ్ చేశారు. మాలల సహనాన్ని ఓపికను రేవంత్ రెడ్డి సర్కార్ పరీక్షిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మాలలపై విషం చిమ్ముతున్నారని అన్నారు. తక్షణమే రిజర్వేషన్ ప్రక్రియను ఉపసంహరించుకోవాలని లేకుంటే జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దీనిపై మాలల కార్యచరణ త్వరలో సిద్ధమవుతుందని జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

## కరాటే ఛాంపియన్ షిప్ లో హర్షవర్ధన్ విజయం

**ఘనంగా సత్కరించిన ఉద్యోగులు,ప్రజలు**







**హుకుంపేట,అస్త్రం ప్రతినిధి :** హుకుంపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జి వి వి సత్యనారాయణ కుమారుడు హర్షవర్ధన్ విశాఖ పోర్టు ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఎనిమిదోవ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 లో అండర్ 14 కేటగిరీలో బూటన్ తో తలపడి మూడవ స్థానంలో రజత పతకం కైవసం చేసుకున్నాడు. ఈ బహుమతి ప్రముఖ సినీ నటుడు సుమన్ చేతుల మీదగా బహుమతి అందుకున్నాడు. అవార్డు గ్రహీత అయినహర్షవర్ధన్ కుఆయన తండ్రి సత్యనారాయణకు తోటి ఉద్యోగులందరూ ఘనంగా సత్కరించారు. అవార్డు గ్రహీత హర్షవర్ధన్ మాట్లాడుతూ ఎక్కువ శాతం అందరూ తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో చదువుపై శ్రద్ధ పెట్టాలి అంటూ చెబుతుంటారు. కానీ నా తల్లిదండ్రులు మనకు చదువుతోపాటు మనలో ఏదో ఒక కళా ఉండాలని చదువుతోపాటు ఏదో ఒక రంగంలో రాణించాలని నన్ను ఈ రంగం వైపు దృష్టి సారించేలా చేయడమే కాకుండా నాలో ఉన్న ప్రతిభను వెలికి తీసిన నా తల్లిదండ్రులకు జీవితాంతం రుణపడి ఉంటానని.అలాగే రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు గెలిచేందుకు అహర్నిశలు శ్రమించి నా తల్లితండ్రులు, కుటుంబంతో పాటు నా దేశానికి కూడా మంచి పేరు తేవడం ఖాయం అన్నారు.

## కోదు (పిటిజీ )తెగ శంకుదేవత పేరు తులసమ్మ

**కువి బిచ్చపరుబు అంటే సంక్రాతి**

**ఈ పండుగ ప్రత్యేకత చుక్కముహూర్తం.**



డుంబ్రిగూడ అస్త్రం ప్రతినిధి: కోదు కులస్తులు ప్రత్యేకంగా జరుపుకునే పండుగకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం పెదకొడపల్లి పంచాయతీ, బురదమామిడి గ్రామానికి చెందిన శంకుదేవుడిని ప్రత్యేక పూజలు నిర్వహింస్తారు. ఈ పండుగలో పివిటిజీ అమరవీరులు మర్రి కామయ్య. బిరుస ముండ రాజీవ్ గోండు కు జోహార్లు తెలుపుతారు. ఉత్తరాంధ్ర ఆదివాసి గిరిజన (పి వి టి జి.) కోదు. తెగ. గిరిజన సంస్కృతికి అధిక ప్రాధాన్యత ఇస్తారు. బిచ్చపరుబు అంటే.సంక్రాంతి అనీ అర్థం.పండగకు సంకుదేవుని పూజ చేస్తారు.కువి వాళ్లకు ఈ తెగకు.పవిత్రమైనది ఈ పండుగ. సంకుదేవుడుకు పండించిన పంట విత్తనాలు పెట్టి భూమిని.నీరుని.అడవిని కొలుస్తాం. పూజిస్తాం.అక్కడే వంటలు వండి.పాటలు పాడుతూదింసా నృత్యాలు చేస్తూఆటలు. ఆడుతారు. చిన్నపిల్లలతో వృద్ధులతో సరదా సంతోషలు తో గడుపుతారు ఈ పండగకు ప్రత్యేకత చుక్క ముహూర్తంతో చేస్తారు( వారి శంకుదేవత పేరు తులసమ్మ) ప్రతి ఏడాది కువి తెగవారు పిల్లలు పెద్దలు స్నానాలు చేసి కొత్తవస్త్రాలు ధరించి శంకుదేవత తులసమ్మ కు వండిన నైవేద్యం పెట్టి కొబ్బరి కాయ కొట్టి పండుగను ఘనంగా నిర్వహించుకొంటారు.

# ఆన్లైన్ కష్టాల్లో రైతన్నలు స్పందించని అధికారులు

### ఇన్చార్జిలతో కొనసాగుతున్న రెవెన్యూ కార్యాలయం

**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** మండలంలోని రైతన్నలు ఆన్లైన్ జరగక అనేక ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో కొన్ని గ్రామాల్లో రీ సర్వే పూర్తికాగా మరికొన్ని గ్రామాల్లో రీ సర్వే జరగలేదు. దీంతో భూములు ఆన్లైన్ కాకపోవడం వల్ల భూములు అమ్ముదాం అన్నా కొనాలన్న ఇబ్బందులు తలెత్తయని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల అనంతరం బదిలీపై వచ్చిన తహసిల్దార్ గత ఏడాది డిసెంబర్ 31న పదవి విరమణ చేశారు. అనంతరం చీడికాడ డిప్యూటీ తహసిల్దార్ కు ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారు. ఒకరోజు విధులు నిర్వహించి అనంతరం గుండెపోటు రావడంతో ఆస్పత్రిలో చేరి సెలవు పెట్టారు. దీంతో మీ మాడుగులకు చెందిన తహసిల్దార్ ను ఇన్చార్జిగా నియమించడంతో మాడుగుల తహసిల్దార్ బాధ్యతలు స్వీకరించలేదు. దీంతో దేవరపల్లి మండలానికి చెందిన తహసిల్దార్ ను చీడికాడ కార్యాలయానికి ఇన్చార్జిగా నియమిస్తూ ఆదేశాలు జరి చేశారు. ఆమె బాధ్యతలు తీసుకున్న వారంలో ఒకటి రెండు రోజులు వచ్చి వెళ్తున్నారు. ఆమె బాధ్యతలు చేపట్టినప్పటికీ అత్యవసర పనులు జరుగుతున్నాయి కానీ భూములకు సంబంధించి ఎటువంటి కార్యక్రమాలు జరగడంలేదని ఆరోపణలు లేకపోలేదు. ఈ ప్రాంతంలో అనేక మంది రైతన్నలు సామాన్య మధ్యతరగతి చెందిన వారు కావడంతో తమ ఇంట్లో పెళ్లిళ్లు చేయాలన్న ఇల్లు కట్టాలన్న ఎంతో కొంత భూమి అమ్ముకోవాల్సిన పరిస్థితి తప్పడం లేదు. దీంతో భూమి అమ్మాలంటే ఆన్లైన్ లేకపోవడం వల్ల అమ్ముకోలేక తమ అవసరాలు తీర్చుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. తహసిల్దార్ పదవీ విరమణ చేసి నెలరోజులు గడిచిన పూర్తిస్థాయి తహసిల్దార్ను అధికారులను నియమించకపోవడంతో కార్యాలయంలో పనులు స్తంభించే పోగా ఇసుక గ్రావెల్ మట్టి వంటివి యదేక్షగా తరలిపోతున్నాయి. ఇన్చార్జి తహసిల్దార్ కావడంతో తాహసిల్దార్ కార్యాలయంలో లేరని తెలుసుకున్న మట్టి మాఫియా ఇసుక అక్రమ రవాణా దారులు రాత్రి పగలు తేడా లేకుండా దర్జాగా తరలిస్తూ జేబులు నింపుకుంటున్న సంఘటనలో ఈ మండలంలో అధిక శాతం జరుగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే తహసిల్దార్ను నియమించాలని మండల వాసులు కోరుతున్నారు.

# కుంభ మేళలో పవిత్ర స్ఠానం చేసిన పురోహితులు ధర్మ ఫణి



**అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** అనకాపల్లి జిల్లా రావికమతం మండలంలోని కొత్తపట్నం, మత్సవానిపాలెం, కంచు గమల, ధర్మవరం చీమలపాడు ఓమ్మవరం,గ్రామాల పురోహితులు వేపా ధర్మ ఫణి శర్మ అత్యంత పవిత్రం గా జరుగుతున్న కుంభ మేళా కార్యక్రమం లో పాల్గొనీ పుణ్య స్థానం ఆచరించి సంతోష వ్యక్తం చేశారు. కోట్లు మంది భక్తులు హిందూ ధర్మ ప్రచార కార్యకర్తలు కుంభమేళాలో పాల్గొని పుణ్య కార్యక్రమాల ఆచరించారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం 144 సంవత్సరాలకు ఒకసారి జరిగే కార్యక్రమం ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. గంగా యమునా సరస్వతి నదుల సంగమమై భక్తులు అనేక పూజా పునస్కారాలు నిర్వహించే త్రివేణి సంగమం సాధారణ కుంభమేళా పది నాలుగు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. అర్ధ కుంభమేళా అనేది ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి హరిద్వార్ లేదా ప్రయాగ లో జరుగుతుంది. పూర్ణ కుంభమేళా అనేది ప్రతి 12 సంవత్సరాలకి ఒకసారి ప్రయాగ ( అలహాబాద్), హరిద్వార్,ఉజ్జయిని, నాసిక్ లలో జరుగుతుంది. 12 పూర్ణ కుంభమేళాలు పూర్తయి తరువాత అంటే నూట నలభై నాలుగు సంవత్సరాలు కు ఒకసారి అలహాబాద్ నిర్వహించబడింది. కుంభ అనేది కుంభ అనేది కుండకు సంస్కృతంలో సమానమైన అర్థం గల పదం. దీనికే కలశం అని అర్థం కూడా ఉంది. భారత ఖగోళ శాస్త్ర ప్రకారం కుంభం అనేది ఒక రాశిని కూడా సూచిస్తుంది. ఈ రాశి లోనే ఈ పండుగ నిర్వహిస్తారు. మేళ అంటే కూటమి, కలయిక లేదా జాతరగా భావించవచ్చు. అని విశిష్టతను తెలియజేశారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి తీర్ధమహొత్సం



**మాడుగుల అస్త్రం ప్రతినిధి :** మండలంలోనీ ముకుంద పురం లో వెలసియున్న శ్రీ ఆంజనేయస్వామివారి తీర్ధ మహొత్సవాన్ని భక్తి శ్రద్ధలతో రథసప్తమిమంగళవారం ఘనంగా నిర్వహించారు.ఆలయ కమిటీచైర్మన్ కర్రి వరాహల రాజు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ప్రజలు సహాయ సహకారాలతో తీర్ధ మహొత్సవాన్ని భక్తి శ్రద్ధ లతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం నుండి ఆలయం లో ప్రత్యేక పూజలు అభిషేకలతో పాటు ముగ్గులు పోటీలు పలు సంస్కృతిక కార్యక్రమాలు.మధ్యాహ్నం గ్రామంలో అన్న సమారాధన నిర్వహించారు. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

# గిరిజన అన్ని కులాలకు గ్రామీణ ఆవాస్ యోజన మంజూరు చేయాలి



కూడా బిల్లులు చెల్లించాలని ప్రతి గృహానికి 500000 నిధులు ఖర్చుపెట్టి బిల్లులు చెల్లించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

**ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి :** ఇటీవల కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన గృహాలకు మండలంలో ఉన్న 23 పంచాయతీలలో ఉన్న బగత. వాల్మీకి మాలి గౌడు,కొండకుమ్మర.కొండదొర, కోటియా తో పాటు అన్ని సామాజిక వర్గాల ఆదివాసి గిరిజనులకు మంజూరు చెయ్యాలని, గృహాలకు సర్వే వేగవంతం చేసి జనరల్ సామాజిక తరగతుల వారందరికి తక్షణమే బిల్లులు చెల్లించాలని సిపిఎం పార్టీ ముంచింగిపుట్టు మండల వైస్ ఎంపీపీ పాటు బోయి సత్యనారాయణ, గిరిజన సంఘం సీనియర్ నాయకులు సొలగం రాసిరం దొర, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ హౌసింగ్ సర్వే, జియో టేకింగ్ చేయాలంటే ప్రస్తుతం ఉన్న సిబ్బంది పంచాయతీ లలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు పర్యవేక్షిస్తూ హౌసింగ్ సర్వే చేయడానికి సాధ్యం కావడం లేదని సమయం సరిపోవటం లేదని ప్రత్యేకంగా హౌసింగ్ సర్వేకు జిల్లా కలెక్టర్ స్పందించి సిబ్బందిని పెంచి సర్వే వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మంజూరు చేసిన ఎన్టీఆర్ గృహాలకు

## చిన్నారి ప్రాణం తీసిన మూఢనమ్మకం



**డుంబ్రిగూడ అస్త్రం ప్రతినిధి :** ఆధునిక యుగంలో సైతం మూఢనమ్మకాలను ఆశ్రయించడంతో ఓ చిన్నారి ప్రాణాలు అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండల కేంద్రంలో కొర్రాయి పంచాయితీలో విషాద ఘటన చోటుచేసుకుంది. పంచాయితీకి చెందిన కొత్తవలస గ్రామానికి చెందిన పాంగి, సిమ్మలు, అప్పన్న దంపతులకు ఐదేళ్ల కుమార్తె పార్వతి అనారోగ్యం కారణంగా ప్రాణాలు కోల్పోయింది. పదిహేను రోజుల క్రితం గాలిజల్లిందని (అమ్మవారు) చిన్నారిని ఇంటి వద్దే ఉంచి మూఢనమ్మకాలను అనుసరించారు. దీంతో పాప ఆరోగ్యం పరిస్థితి విషమించి సోమవారం అర్ధ రాత్రి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. చిన్నారి తల్లిదండ్రులతో పాటుగా కుటుంబికులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి మూడు నామినేషన్లు

**పాకలపాటి రఘువర్మ రెండు, మిగిలిన ఇద్దరూ ఒక్కో సెట్ పత్రాలు అందజేత**

**నామినేషన్ పత్రాలను స్వీకరించిన ఆర్వో, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



**అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** విశాఖపట్టణం, ఉత్తరాంధ్ర పరిధిలోని విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలకు సంబంధించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి మంగళవారం మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. 03న నోటిఫికేషన్ వెలువడిన తొలి రోజు ఎవరూ నామినేషన్ దాఖలు చేయకపోగా రెండో రోజు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. రిటర్నింగ్ అధికారి, విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను తన కార్యాలయంలో కలిసి సంబంధిత పత్రాలను సమర్పించారు. అనంతరం ఆర్వో సమక్షంలో ప్రమాణం చేశారు. ఏపీటీఎఫ్ మద్దతుదారుగా బరిలోకి దిగిన పాకలపాటి రఘువర్మ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేయగా, కోసూరు రాధాకృష్ణ, సత్తలూరి శ్రీరంగ పద్మావతి ఒక్కో సెట్ పత్రాలను ఆర్వోకు సమర్పించారు.రఘువర్మ వెంట ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఇతర మద్దతుదారులు పాల్గొన్నారు. ఏఆర్వో బీహెచ్ భవానీ శంకర్, నోడల్ అధికారి దయానిధి, ఎన్నికల సెల్ అధికారులు సంబంధిత సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేసి అభ్యర్థులకు సహాయ సహకారాలు అందజేశారు.




## ఘనంగా పరదేశమ్మ అమ్మవారి తీర్థ మహొత్సవం

**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** మండలంలోని శంభువానిపాలెం గ్రామంలో పరదేశమ్మ తల్లి అమ్మవారి తీర్థ మహొత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం నుండి అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా స్థాయి ఎడ్లబల్ల పరుగుల ప్రదర్శన నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి జై వీరాంజనేయ (దేవరాపల్లి) 12 వేలు, రెండవ బహుమతి పరిదేశమ్మ తల్లి (వావిలాపాడు)10 వేలు, సాలుపర్తి రామనాయుడు 8. వేలు, చొప్పున బహుమతులు అందజేశారు. మిగిలిన వారికి వరుస క్రమంలో 6 వేలు,5 వేలు, 4 వేలు, 3 వేలు,2 వేలు, వెయ్యి రూపాయలు చొప్పున అందజేశారు. జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు రసవత్తరంగా నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు10 వేలు, 6 వేలు, 4 వేలు చొప్పున అందించారు. రాత్రికి వివిధ సాంస్కృతిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉగ్గిన దేవుళ్ళు, సర్పంచ్ చల్లా లక్ష్మి నాయుడు, టిడిపి నాయకులు చల్లా నానాజీ, చల్లా తాతయ్యలు, పాల్గొన్నారు.

## పాడేరు టిడిపి ఇన్చార్జి నీ మర్యాదపూర్వకంగా కలిసిన మురళీకృష్ణ



**కొయ్యూరు అస్త్రం ప్రతినిధి :** అల్లూరి సీతారామరాజు జిల్లా టిడిపి ఇన్చార్జి గిడ్డి ఈశ్వరిని కొండ గోకిరి దత్తపుత్రుడు మురళీకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కొయ్యూరు మండలం పరిధిలో నెలకొన్న పలు సమస్యలను ఆమెకు వివరించారు. కొండగోకిరి పంచాయతీ కొత్త పాడి,పాత పాడి గ్రామాలకు వెళ్ళే మార్గం మధ్యలో ఉన్న వంతెన పూర్తిగా కూలిపోయిందని, ఇక్కడ ప్రజలు రాకపోకలకు పడుతున్న ఇబ్బందులను వివరించారు. రత్నంపేట పంచాయతీ, గోకిరి పంచాయితీ కాక సుమారు 7 పంచాయితీ లు 25 గ్రామాలు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. పాడేరు మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జి ఈశ్వరి సానుకూలంగా స్పందించి తొందరలోనే వంతెన నిర్మాణం కోసం బడ్జెట్ కేటాయింపు చేయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండగోకిరి యువ సైన్యం సభ్యులు పాల్గొన్నారు.

# పోలీసు శిక్షణ కేంద్రంలో మౌలిక వసతుల కల్పిస్తాం..: ఎస్పీ వకుల్ జిందల్..

**విజయనగరం జిల్లా అస్త్రం ప్రతినిధి :** జిల్లా సారిపల్లి పోలీసు శిక్షణ కేంద్రంను ఎస్పీ వకుల్ జిందల్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. మౌళిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శిక్షణ కేంద్రంలో అవసరమైన మౌళిక వసతులను కల్పిస్తామన్నారు. ప్రస్తుతం పోలీసు కానిస్టేబుళ్ళ వృత్తి నైపుణ్యాలను మెరుగుపర్చే శిక్షణ కార్యక్రమంలు కొనసాగుతున్నాయన్నారు. శిక్షణ కేంద్రంలోని తరగతి గదులను, కార్యాలయం, వంట గది, డైనింగు హాలు, స్టోరు రూం, వాష్ రూం, స్నానపు గదులు, మినరల్ వాటర్ ప్లాంట్, లైబ్రరీ, పరేడ్ గ్రౌండు, ఫైరింగు రేంజ్ లను ఎస్పీ పరిశీలించారు. శిక్షణ కేంద్రం ప్రారంభంలో కల్పించిన మౌళిక వసతులను పరిశీలించి, వాటికి అదనంగా అవసరమైన వసతులను కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. మంచాలు, పరుపులు, క్రీడా సామగ్రి, టేబుల్స్, కంప్యూటర్లు, ఫ్యానుల పని తీరును డిటిసి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుమారు 200మంది పోలీసు కానిస్టేబుళ్ళు శిక్షణ పొందేందుకు అవసరమైన నిర్మాణాలను గతంలోనే చేపట్టినట్లుగా అధికారులు ఎస్పీకి వివరించారు. ప్రధానంగా మంచినీటి సమస్య ఉన్నట్లుగా అధికారులు ఎస్పీ దృష్టికి తీసుకొని రాగా అవసరమైన మంచి నీటి వసతిని కల్పించేందుకు మున్సిపల్ అధికారులతోను ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి, చర్యలు చేపడతామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, డిటిసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# మై హెూమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలోఉచిత పశు వైద్య శిబిరం

**మఠంపల్లి: ఫిబ్రవరి 4 ( అస్త్రం న్యూస్ ):** స్థానిక మై హెూమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేళ్ళచెరువు మరియు సూర్యాపేట జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మఠం పల్లి మండలం చౌటపల్లి గ్రామంలో మంగళవారం ఉచిత మహా పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు నిర్వహించారు.ఇట్టి పశు వైద్య శిబిరాన్ని జిల్లా పశు వైద్య అధికారి శ్రీనివాసరావు , మై హెూమ్ ఇండస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్స్ ఉత్తమ్ సింగ్ ప్రారంభించి రైతులకు ఉచితంగా మందులు అందజేశారు. ఇట్టి ఉచిత క్యాంప్ నందు డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ శైలజ, డాక్టర్ శ్రావణి, డాక్టర్ రమేష్ నాయక్ పాల్గొని ఆవులు 25, ఎద్దులు 80, మేకలు, గొర్రెలు 2530, కోళ్లు 260, పెంపుడు కుక్కలు 10 మొ.లగు వాటికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిసరాల పరిశ్రమల సహకారంతో ఉచిత క్యాంపులు నిర్వహిస్తున్నామని, రైతులందరూ సద్వినిగం చేసుకొని గ్రామంలో పశుసంపదని కాపాడుకోవాలని ఆయన అన్నారు, గ్రామాలలో పశు సంపద రోజు రోజు తగ్గిపోవటం బాధాకరం అని, పశువుల కి పచ్చనీ గడ్డే మంచి ఆహారం అని ,రైతులు ఈ విషయం గమనం లోకి తీసుకోవాలి. అని గ్రామ రైతులను కోరారు.మేము అడగగానే ప్రతి సంవత్సరము ఉచితంగా క్యాంప్ నిర్వహిస్తున్న మై హెూమ్ యాజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజా ప్రతినిధులు క్యాంపు ఏర్పాటు పై హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చౌటపల్లి గ్రామ ప్రజా ప్రతినిధులు వెంకట నారాయణ, కృష్ణ వేణి నరేష్, వేణుగోపాల స్వామి దేవాలయచైర్మన్ సింగారాపు సైదులు,రాంరెడ్డి, లింగయ్య, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు పరిశ్రమ మైన్స్ జి.యం.శ్రీనివాసరావు, ఏ.జి.యం శ్రీనివాస్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్య భీమాను సద్వినియోగం చేసుకోవాలి





అస్త్రం న్యూస్,ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి: 4 ఆరోగ్య భీమాను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని టాటా ఏఐజీ సౌత్ ఇండియా జెడ్ఎస్ఎం రామకృష్ణ రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కొండ రంజిత్, చిర్రం నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టాటా ఏఐజీ బ్రాంచ్ కార్యాలయాన్ని మంగళవారం ఆర్ఎస్ఎం వివేక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ%ౌ%మారుమూల గ్రామాల ప్రజలకు సేవ చేయడానికే ఈ ప్రాంతంలో బ్రాంచ్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఆరోగ్య భీమాపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వైద్య చికిత్స ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో ఆరోగ్య బీమా ఒక వరంగా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎం రాజ్ కుమార్, సిఎస్ఎం సతీష్, నాగేష్ , పీఎస్ఏ కొండ రంజిత్ , ఏస్ఏ చిర్రం నాగరాజు, టాటా ఏఐజీ ప్రొడ్యూసర్లు లింగాల సందీప్,సామల్ల దేవరాజు మరియు కస్టమర్ లు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ అనుబంధ ఓటర్ల నవీకరణ సమావేశం

**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి4:** మండల ప్రజా పరిషత్ కార్యాలయం చొప్పదండి నందు రెండవ గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 నిర్వహణ కోసం మంగళ వారం రోజు చొప్పదండి గ్రామపంచాయతీల పరిధిలోని వార్డుల వారీగా సప్లమెంటరీ అనుబంధ ఓటర్ల నవీకరణ -2 నిమిత్తము వివిధ రాజకీయ పార్టీల గౌరవ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.ఇట్టి సమావేశానికి మొగిలి మొగిలి మహేష్ బిజెపి మండల అధ్యక్షులు, లోక రాజేశ్వర్ రెడ్డి టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మరియు మండల పా




# సబ్ స్టేషన్ లు గల గ్రామాలలో సోలార్ ప్లాంట్



## రాజన్నపేట, కోరుట్ల పేట, నారాయణపూర్ లో ఏర్పాటుకు సన్నాహాలు

## భూములు లీజుకు ఇచ్చే వారికి భారీగా నజరానా

ఆస్త్రం న్యూస్, ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి: 4: రాజన్న సిరిసిల్ల జిల్లా లోని పలు మండలాలలో ప్రభుత్వ కంపెనీ ద్వారా సోలార్ ప్లాంట్ లు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట, కోరుట్ల పేట, నారాయణపూర్, తిమ్మాపూర్, అక్కపల్లి, ఎల్లారెడ్డిపేట, వెంకటాపూర్ లో విద్యుత్ సబ్ స్టేషన్ లు ఉండగా వాటి పరిధిలో గల గ్రామంలో సోలార్ ప్లాంట్ లు ఏర్పాటు చేసేందుకు భూ సేకరణ చేస్తున్నామని స్త్రీ శక్తి ప్రవేట్ లిమిటెడ్, రాజన్న సిరిసిల్ల విమెన్ అగ్రిప్రిన్యూర్స్ ఫెడరేషన్ కంపెనీ తెలియజేసింది. సోలార్ ప్లాంటు ఏర్పాటు చేసేందుకు రైతులు ఎవరైనా ఒక ఎకరం భూమి ఇస్తే వారికి సంవత్సరానికి 30 వేల రూపాయలతో పాటు ఒకరికి అందులో ఉద్యోగం కల్పిస్తామని తెలిపారు. ఎకరం భూమికి ప్రతి సంవత్సరం 10% పెంచడం జరుగుతుందని భూమి లీజుకు ఇస్తే 25 సంవత్సరాల పాటు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూమి లీజుకు ఇచ్చిన రైతు కుటుంబంలో వారి చదువును బట్టి నెలకు 20 వేల నుండి 50 వేల వరకు జీతం గా వచ్చే ఉద్యోగాన్ని ఇస్తామని కాబట్టి భూమిని లీజుకు ఇవ్వడానికి రైతులు ముందుకు రావాలని తెలిపారు. ఒక్కో గ్రామంలో రెండు ఎకరాల నుండి 10 ఎకరాల వరకు అవసరం ఉంటుందని ప్రతి సంవత్సరం ఒక ఎకరానికి 30 వేల రూపాయల వరకు ఇవ్వడంతో పాటు ఒకరికి ఉద్యోగం ఇవ్వడం జరుగుతుందని సోలార్ ప్లాంట్ నిర్వాహకులు తెలిపారు. సోలార్ ప్లాంటును నిర్వహించేందుకు గ్రామానికి ఒక కోఆర్డినేటర్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా భూములు ఇచ్చే రైతులు ఉంటే ఈనెల ఆరవ తారీకు లోపు 9652971213 జిల్లా కోఆర్డినేటర్ మల్లేష్ ను సంప్రదించాలని సూచించారు,

# రవాణా శాఖ అధికారి శ్రీమతి టివిఎన్ లక్ష్మీ గారి ఆధ్వర్యంలో రహదారి భద్రతపై పలు వాహనచోదకులకు అవగాహన






కందుకూరు అస్త్రం న్యూస్ : 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా ఈరోజు అనగా తేదీ 04 02 2025 న కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్డు జంక్షన్ నందు కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి శ్రీమతి టివిఎన్ లక్ష్మీ గారి ఆధ్వర్యంలో రహదారి భద్రతపై పలు వాహనచోదకులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ యొక్క ప్రాధాన్యత అదే విదంగా కార్ నడుపు నప్పుడు సీట్ బెల్ట్ ధరించుట వలన కలుగు ప్రయోజనముల గురించి వివరించుట జరిగినది. అదేవిధంగా కందుకూరు టాక్సీ స్టాండ్ ఓనర్ మరియు డ్రైవర్ సోదరులను రవాణా శాఖ కార్యాలయం నందు రహదారి భద్రత పై అవగాహన కల్పించడం జరిగినది. మద్యం సేవించి వాహనమును నడుపు రాదని, తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించే వాహనమును నడుపవలెనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీ చెన్నూరి రాంబాబు గారు మరియు నెల్లూరు ఎన్ఫోర్స్మెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి గోపి నాయక్ గారు పాల్గొనడం జరిగినది.



# క్యాన్సర్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన

**చంద్రశేఖరపురం.: అస్త్రం న్యూస్ :** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మంగళవారం చంద్రశేఖరపురం మండలంలోని బస్టాండ్ ఆవరణంలో విద్యార్థులకు క్యాన్సర్ పై గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్,ఆర్ టి సి కండక్టర్ మంద్రు రమేష్ బాబు అవగాహన కల్పించారు.పోగాకు గుట్కా, అల్కహాల్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ వస్తుందని అన్నారు.తల్లిదండ్రులకు ఇవి తీసుకోకుండా అవగాహన కలిగించాలని విద్యార్థులకు తెలిపారు.క్యాన్సర్?ను ముందుగానే గుర్తించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సాహించడమే ఈ దినోత్సవం ప్రాముఖ్యతని హెల్తీ లైఫ్?స్టైల్?తో క్యాన్సర్? కేసులను నిరోధించవచ్చని అన్నారు. ప్రతి సంవత్సరం క్యాన్సర్? డేని ఒక్కో థీమ్?తో చేస్తారని ఈ ఏడాది 'యునైటెడ్ బై యూనిక్' అనే థీమ్?ని అంశం గా తీసుకోని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రమాద కారకాలను తగ్గించడం వల్ల 30 నుంచి 50 శాతం క్యాన్సర్?లను నివారించవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపిందని అన్నారు.

బయటతినే ఫుడ్స్, సింథటిక్ కలర్స్, అన్?హెల్తీ ఫుడ్ క్యాన్సర్ కారకాలను పెంచుతుంది కాబట్టి తినే ఆహారంలో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్? ప్రోటీన్లతో నిండి ఆహారం ఉండేలా చూసుకోవాలని అన్నారు.రోజు పౌష్టికాహారం తీసుకుంటూ యోగ, మెడిటేషన్, వ్యాయామం చేయాలని సంపూర్ణ ఆరోగ్యం అనేది బంగారు బాల్యం కార్యక్రమంలో ఒకటని విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీ వివేకా డిగ్రీ కాలేజీలో ఘనంగా జరిగిన వార్షికోత్సవ వేడుకలు...




కందుకూరు : అస్త్రం న్యూస్: కందుకూరు పట్టణంలోని, ఓవి రోడ్ లో ఉన్న బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల వారి శ్రీ వివేక డిగ్రీ కాలేజ్ నందు మంగళవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ,విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.అనంతరం ఆటల పోటీలలో మరియు పరీక్షలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ..డిగ్రీ అనంతరం కోర్సుల పై దృష్టి సారించి భవిష్యత్తు లో తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకొని రావాలని విద్యార్థులకి సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు,డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు,చైర్మన్ ఉన్నం భాస్కరరావు తనయుడు మహేష్, కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు,తదితర కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 6వ తేదీన మండల అధికారులతో సమీక్ష సమావేశం

### సమీక్ష సమావేశంలో పాల్గొంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య





పొన్నలూరు : అస్త్రం న్యూస్ : ఈనెల ఆరవ తేదీన ఉదయం 10 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పొన్నలూరు మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య హాజరవుతారని కావున మండలంలో ఉండే ప్రజలు నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరడం జరిగింది.

## ఆధునిక యుగంలో డోలిమోత

### నిండు గర్భిణీ కి తప్పని నరకయాతన.

### ఆదివాసుల అగచాట్లు ఆగేదేన్నాడో



**డుంబ్రిగూడ అస్త్రం ప్రతినిధి :** ప్రభుత్వాలు ఎన్ని మారిన నేతలందరు వచ్చిన గిరిజన గ్రామాల్లో గిరిజనుల తలరాతలు మారడం లేదు. ఆధునిక యుగంలో సైతం గిరిజన మహిళలు ప్రసవించాలంటే ప్రయాస పడక తప్పని పరిస్థితులు నెలకొంటున్నాయి అంటే గిరిజన గ్రామాల అభివృద్ధి ఏ విధంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఒక ప్రాణం పోసేందుకు గిరి మహిళ తన ప్రాణాలను సైతం పణంగా పెట్టే దుస్థితి నేడు కనిపిస్తుందనక తప్పదు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువెలి మండలం మాడగడ పంచాయతీలోని పిటిజీ జాకర వలస గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు పడక తప్పడం లేదు. గ్రామానికి చెందిన మర్రి బుజ్జి నిండు గర్భిణీ డోలి మోతతో నరక యతన పడుతూ సుమారు రెండున్నర కిలోమీటర్లు ప్రయాణం చేసి రహదారి పైకి చేర్చి ఆసుపత్రికి తరలించారు. స్వాతంత్ర్యం వచ్చి77సంవత్సరాలు కావస్తున్నా గిరిజన గ్రామాలకు నేటికీ రోడ్డు సౌకర్యం లేకపోవడం దురదృష్టకరం. పాలకులు మారుతున్నారు. అధికారులు వస్తున్నారు పోతున్నారు.కానీకొండల్లో లోయల్లో జీవించే గిరిజనుల జీవితాలు చీకట్లో తొలగడం లేదు. జబ్బులు పురిటి నొప్పులతో గర్భిణీ లకు ఆసుపత్రికి తరలించాలంటే అంబులెన్స్ లు వచ్చేందుకు కనీసం రోడ్డు సౌకర్యం లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో వీరి ప్రాణాలు గాల్లో కలిసిపోతున్న సంఘటనలు లేకపోలేదు. ఎప్పుడు గిరిజన బ్రతుకులు మారుతాయో ఈ డోలిమోత సమస్యలు ఎప్పుడు పరిష్కారం అవుతాయో అంటూ గిరిజనులు తమ తమ దేవుళ్లను మొక్కుతున్నారు. ప్రతి ఎన్నికల్లో నేతల రావడం హామీల వర్షం కురిపించడం అధికారం చేపట్టడం వీరిని మర్చిపోవడం తరచూ జరుగుతూనే ఉంది. ఇప్పటికైనా ఈ సమస్యలు చూసైనా కూటమి రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని పుల్లలచెరువు, యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ లను మరియు యర్రగొండపాలెం సర్కిల్ ఆఫీస్ ను తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్

### పోలీసు స్టేషన్ల పరిధిలో ఎక్కువగా నమోదవుతున్న కేసుల వివరాలు, ప్రస్తుత స్థితిగతులపై ఆరా.... పలు రికార్డుల పరిశీలన

### సాంకేతిక పరిజ్ఞానంతో నేర పరిశోధన, నేర నియంత్రణకు కృషి చెయ్యాలి

### మహిళలు/చిన్నారులు/ వద్ధులపై జరిగే నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి








**ఎర్రగొండపాలెం అస్త్రం :** పోలీస్ స్టేషన్ ల మరియు సర్కిల్ ఆఫీస్ ల స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి పుల్లలచెరువు, యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ లను మరియు యర్రగొండపాలెం సర్కిల్ ఆఫీస్ ను తనిఖీ నిర్వహించారు. స్టేషన్/సర్కిల్ ఆఫీస్ పరిసరాలను, గదులను, రిసెప్షన్ కౌంటర్, పాత క్వార్టర్స్, స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, పలు రిజిస్టర్లు, సిడి ఫైల్స్ మరియు పలు రికార్డులను తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ పరిధిలో స్టేషన్ పరిధిలో నేర మరియు శాంతి భద్రతల పరిస్థితిని, ఎక్కువగా ఎలాంటి కేసులు నమోదవుతున్నాయో, ఎంతమంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో ఆరా తీశారు. క్వాలిటీ ఆఫ్ ఇన్విస్టిగేషన్ తో కేసుల్లో విచారణ వేగవంతం చేసి పెండింగ్లో ఉన్న కేసులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.సాంకేతిక పరిజ్ఞానంతో నేర పరిశోధన, నేర నియంత్రణకు కృషి చెయ్యాలని, మహిళలు/ చిన్నారులు/వృద్ధులపై జరిగే నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నేర కట్టడికి బస్టాండ్లు, స్టేషన్ల వంటి రద్దీ ప్రదేశాల్లో విజువల్ పోలీసింగ్ చేపట్టి వాహనాల తనిఖీలు, అనుమానితులను గుర్తించి విచారించాలని, చెడునడత గలవారిపై, పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు చేస్తూనే ట్రాఫిక్ రూల్స్ పాటించనివారిపై తగిన చర్యలు తీసుకోవాలని, డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని, స్టూడెంట్స్ కి గుడ్ %డ% బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గంజాయి లాంటి డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి, సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి గ్రామాల్లోప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలని సూచించారు.పి.చెరువు పోలీస్ పరిధిలోని 45 సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. స్థానికంగా జరిగే నేరాలతో పాటు గ్రామాల్లో జరిగే ఏదైన నేరాలు/ గొడవలను నిఘా నేత్రాలు నిక్షిప్తం చేస్తాయని, పోలీసులకు కేసుల దర్యాప్తులో సీసీ కెమెరాల ఫుటేజీలు కీలకంగా మారుతున్నాయన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, బాధితుల ఫిర్యాదుల పట్ల ఏలాంటి జాప్యం లేకుండా తక్షణమే స్పందించాలని, ప్రొయాక్టీవ్ పోలీసింగ్ తో సిబ్బంది అందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ప్రజల మనలను పొందాలని పోలీస్ శాఖ మంచి పేరు తీసుకురావాలని సూచించారు.జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, వై.పాలెం సిఐ ప్రభాకర్ రావు, పుల్లల చెరువు ఎస్సై సంపత్ కుమార్, వై.పాలెం ఎస్సై చౌదయ్య మరియు సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి

### యువత ఉద్యోగాలు అడగడం కాదు, ఇచ్చే స్థాయికి ఎదగాలన్నదే చంద్రబాబు నాయుడు ఆశయం ..డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి






**ఒంగోలు : అస్త్రం న్యూస్ :** విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు. మంగళవారం నాడు ఒంగోలులోని పేర్నమిట్టలో ప్రతిభా కళాశాల వార్షికోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....జీవితాన్ని నిర్ణయించేది విద్యార్థి దశ అని విద్యార్థులు చెడు అలవాట్లకు లోనవుకుండా క్రమశిక్షణతో కష్టపడి చదవాలన్నారు. విద్యకే కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతనిస్తోందని, గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేశామన్నారు. లోకేశ్ మంత్రిగా విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని, లోకేశ్ చేతిలో రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్ సురక్షితంగా ఉందన్నారు. యువత ఉద్యోగాలు అడగడం కాదు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని చెప్పారు. జిల్లాలో పరిశ్రమలు పెట్టుబడులు తీసుకొచ్చి చదువుకున్న యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా తక్కువ ఫీజుతో వేలాదిమంది విద్యార్థులకు విద్యనందిస్తూ, వందలాది మంది సిబ్బందికి ఉపాధి కల్పిస్తున్న ప్రతిభా కళాశాల యాజమాన్యాన్ని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభినందించారు.

## వీరబద్రపురం బోయలపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం






యర్రగొండపాలెం అస్త్రం న్యూస్ :- మండలంలోని వీరబద్రపురం మరియు బోయలపల్లి గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న కంది, మిరప పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి,అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె .వి. శేషా రెడ్డి మాట్లాడుతూ రభీ కాలంలో సాగుచేసిన ప్రతి పంటను పంట నమోదు చేసుకోవాలి అని మరియు ఖరీఫ్ లో కంది పంట సాగు చేసిన ప్రతి ఒక్కరు రైతు సేవ కేంద్రం సిబ్బంది దగ్గరకు వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని తెలియజేసారు.అలాగే ఉద్యానశాఖ అధికారి శ్రీ .పి ఆదిరెడ్డి గారు మాట్లాడుతూ మిరప లో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేసారు .అదే విదంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున మిరప పంటలను పరిశిలించి ,రైతులు ఉపయోగిస్తున కాషాయాలు గురించి అడిగి తెలుసుకొని ,అధికారుల అద్వర్యంలో ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది వేపాకుల కాషాయం తయారీ విదానం మరియు ఉపయోగాలను రైతులకు వివరించటం జరిగినది.ఈ కార్యక్రమంలో ఏ జీవో ధనేశ్వర్ నాయక్, ఆర్ ఎస్ కెసిబ్బంది రమేష్,అంజి నాయక్ ,ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది మరియు రైతులు పాల్గొనారు .